RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.
9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD
సంపుటి : 10 సంచిక : 248 సోమవారం 07 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## నీటి పంచాయతీ..
## అధికారులతో ఉత్తమ్ కీలక భేటీ



- తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం నడుస్తోంది.
- ఆ క్రమంలో మరికొద్ది రోజుల్లో ఈ అంశం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.
- ఈ నేపథ్యంలో ఈ విషయంపై భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు.

## కంచె గచ్చిబౌలి భూములపై
# కేటీఆర్ సంచలన లేఖ..

**పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ**

- పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.
- విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు.
- భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు.



వివరాలు 2లో..

హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల అపూర్వ పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ అన్నారు. విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు. కంచె గచ్చిబౌలి భూములను శాశ్వతంగా కాపాడుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. యూనివర్శిటీ హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని ఆయన చెప్పారు. తరలింపు, ఏకో పార్క్ అంటూ ప్రభుత్వం కుట్రలు చేస్తోందంటూ

## మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు



- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
- కేంద్రమంత్రికి కౌంటర్ ఇస్తూ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనుమతి లేకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ కనీసం టిఫిన్ కూడా చెయ్యరని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## మన్యం జిల్లాలో డిప్యూటీ సీఎం
# పవన్ పర్యటన

**'అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రహదారులను అభివృద్ధి**



2లో

- ★ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం 'అడవి తల్లి బాట' పేరుతో పవన్ పర్యటన
- ★ ఈనెల 7 నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులు పాటు జరగనున్న పర్యటన
- ★ రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

అమరావతి : గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం సరికొత్త కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. 'అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో

## రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు
# తెలిపిన చంద్రబాబు, పవన్

- శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రామరాజ్య పాలన ఆవిష్కృతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని వెల్లడి
- రాముడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాని పవన్ తెలిపారు.
- శ్రీ రాముడు పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని మంత్రి నారా లోకేశ్ స్పష్టం



వివరాలు 2లో..

అమరావతి : ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచంద్రుడని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పాలకుడు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శనీయుడుగా

## అమరావతి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనలో కదలిక



స్టార్టప్ ఏరియాగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం
ఇటీవలే రాజధానిలో పర్యటించిన సింగపూర్ ప్రతినిధులు

అమరావతి : రాజధాని అమరావతి స్టార్టప్ ఏరియాగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణంపై మళ్లీ కార్యాచరణ ప్రారంభమైంది. ఇటీవలే సింగపూర్

## వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర



వక్ఫ్ (సవరణ) బిల్లు-2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం- ఇకపై చట్టంగా వక్ఫ్ బిల్లు
ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

ఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లు-2025కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది. ముసల్మాన్ వక్ఫ్ రద్దు బిల్లు- 2025కు కూడా ముర్ము ఆమోదాన్ని తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కేంద్రం శనివారం రాత్రి ఓ ప్రకటనను విడుదల చేసింది.

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో
# భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
- ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
- పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్



2లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు.

## తమిళనాడుకు నిధులపై
# స్టాలిన్‌కు మోదీ కౌంటర్

నిధుల కేటాయింపుపై స్పష్టీకరణ
గతంతో పోలిస్తే తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇస్తున్నామని వెల్లడి
బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు.
"కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు"



తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని మోదీ స్పష్టం చేశారు. "కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు" అంటూ స్టాలిన్ సహా ఇతర పార్టీల నేతలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, పవన్

మొదటి పేజి తరువాయి

వాడవాడలా జరిగే నవమి వేడుకలు గ్రామాల్లో కొత్త శోభను ఆవిష్కరించాలని కోరుకుంటున్నారు. ఆ సీతారాముల దయతో ఇంటిల్లిపాది ఆనంద ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్: రాష్ట్ర ప్రజలందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సకల ప్రాణికోటికి హితవు కలిగించే సాధుమూర్తి శ్రీరాముడు అని కొనియాడారు. ఒక నాయకుడు ఎంత నిబద్ధతతో పాటించాలో రాముడి నుంచి గ్రహించాలని సూచించారు. కలియుగంలోనూ రామ నామం వాడవాడలా మార్మోగుతోందని దుష్ట పాలనకు ప్రజలు ధర్మబద్ధంగా చరమగీతం పాడారని తెలిపారు. రాముడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాని పవన్ తెలిపారు. రామరాజ్య పాలన ఆవిష్కృతం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంత్రి నారా లోకేశ్: ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిదర్శమైన శ్రీ రాముడు పట్టాభిషిక్తుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ధర్మమార్గంలో నడిచినవారికి శ్రీరాముడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాడని అన్నారు. శ్రీరామ నవమి అందరికీ సుఖ సంతోషాలను, ఆరోగ్యాన్ని అందించాలని, శ్రీరామ చంద్రమూర్తి దయ కుటుంబంపై ఉండాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## మన్యం జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన

మొదటి పేజి తరువాయి

రహదారులను అభివృద్ధి చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 7 నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులు పాటు పర్యటించనున్నారు. ఈ నెల 7వ తేదీ ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామానికి చేరుకుంటారు. పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించడంతోపాటు అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అక్కడే బహిరంగ సభలో పాల్గొంటారు. ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం: ఏప్రిల్ 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్ట చేరుకుని అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు చేరుకుంటారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

## తమిళనాడుకు నిధులపై స్టాలిన్‌కు మోదీ కౌంటర్

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, తమిళనాడును విస్మరిస్తోందని స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని, రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచామని మోదీ వివరించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కేంద్రం తమకు నిధులు ఇవ్వడం లేదని స్టాలిన్ చేస్తున్న ఆరోపణలను మోదీ ఖండించారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో తమిళనాడు పాత్ర చాలా గొప్పదని అన్నారు. తమిళనాడు ఎంత బలంగా ఉంటే భారతదేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. తమిళనాడు అభివృద్ధికి నిధుల కేటాయింపుపై స్పష్టతనిచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించినట్లు తెలిపారు. దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించిందని మోదీ పేర్కొన్నారు. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900 కోట్లు మాత్రమే వచ్చేవని, ఈ ఏడాది తమిళనాడు రైల్వే బడ్జెట్ రూ.6,000 కోట్లకు పైగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం ఇక్కడ 77 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తోందని, ఇందులో రామేశ్వరంలోని రైల్వే స్టేషన్ కూడా ఉందని ఆయన తెలిపారు.

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్ధిదారుల ఇంట సహపంక్తి భోజనం చేసి పథకం అమలును స్వయంగా పరిశీలించానని వెల్లడించారు. అంతకు ముందు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

## నీటి పంచాయతీ.. అధికారులతో ఉత్తమ్ కీలక భేటీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 06: తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడం రోజూ రోజుకు తీవ్రతరమవుతోంది. అలాంటి తరుణంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా తెలంగాణకు నీటి విషయంలో జరుగుతోన్న అన్యాయంపై కృష్ణా ట్రిట్యునల్‌లో వాదనలు వినిపించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌కు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలసౌధలో న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై.. ఆ యా అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటా, ఏపీతో వివాదాలపై సుప్రీంకోర్టులో వినిపించాల్సిన వాదనలపై ఈ సమావేశం వేదికగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తదితరులు హాజరయ్యారు. మరోవైపు ఈ అంశంపై ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ విచారణలో ప్రస్తావించాల్సిన అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైద్య నాథన్ వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రెండుగా విడిపోయి దశాబ్దం దాటింది. విభజన సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. వాటి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. నీటి వివాదాలు మాత్రం ఈ ఇరు రాష్ట్రల మధ్య తరచూ చోటు చేసుకొంటున్నాయి. కృష్ణా, గోదావరి జలాలు.. వాడుకోవాల్సిన వాటి కంటే.. అధికంగా ఏపీ వాడేసుకొంటుందంటూ తెలంగాణ ఆరోపిస్తుంది. ఈ అంశంపై పలుమార్లు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు వివిధ సందర్భాల్లో సమావేశాలు నిర్వహించి.. చర్చలు జరిపినా ఫలితం మాత్రం శూన్యం. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రల మధ్య నీటి వాటా కోసం.. కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఈ ఏడాది మూడో వారంలో సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వినిపించాల్సిన వాదనలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో పలు కీలక విషయాలను చర్చించనట్లు తెలుస్తోంది.

## వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర

మొదటి పేజి తరువాయి

ఇటీవల వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 పార్లమెంటు ఆమోదం పొందింది. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. బుధవారం లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై 13 గంటలకు పైగా చర్చ జరిగిన తర్వాత సవరణల వారీగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటేశారు. రాజ్యసభలోనూ 12గంటల పాటు చర్చలు జరిగిన తర్వాత బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. వక్ఫ్ బిల్లు పేరును యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది. వక్ఫ్? బిల్లు పార్లమెంట్?లో ఆమోదం పొందిన తర్వాత ఇదోక చరిత్రాత్మక మలుపు అని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీయటం ప్రభుత్వం ఉద్దేశం కాదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమానికి నాయకత్వం వహిస్తామని "ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు" తెలిపింది. చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే వరకు అన్ని మత, సామాజిక సంస్థల సమన్వయంతో ప్రచారం కొనసాగుతుందని పేర్కొంది.

# కంచె గచ్చిబౌలి భూములపై కేటీఆర్ సంచలన లేఖ..

మొదటి పేజి తరువాయి



మండిపడ్డారు. నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయని అన్నారు. భూముల కోసం పోరాటం చేసిన విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రాశారు.

### కేటీఆర్ లేఖ ఇదే..

విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని కేటీఆర్ అన్నారు. నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని చెప్పారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు. విద్యార్థులతోపాటు దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దళారి మాదిరిగా ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచె గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అటెన్షన్ డైవర్షన్ కోసం బెదిరింపు ధోరణిలో ఎకో పార్క్ ఏర్పాటు, ఫోర్త్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకుని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని చెప్పారు. కాంగ్రెస్ చెప్తున్న ఎకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా హెచ్‌సీయూ నిలిచిందని వెల్లడించారు. విద్యార్థుల పోరాటం ఫలించి ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను సుప్రీంకోర్టు అడ్డుకుందని, అయితే కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని లేఖలో పేర్కొన్నారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలే ఉందని.. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలియజేశారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున 400 ఎకరాల పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రకృతికి విఘాతం కలగకుండా, యూనివర్శిటీకి ప్రమాదం రాకుండా బీఆర్ఎస్ పార్టీ.. విద్యార్థులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల స్ఫూర్తిని, విద్యార్థుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని భూములు వేలం వేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పటిదాకా ప్రస్తుత పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

మాజీమంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్..

కంచె గచ్చిబౌలి భూముల వాస్తవాలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ముడిపెట్టడం హాస్యాస్పదంగా ఉందని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో ఏఐ యూనివర్శిటీ పెడతామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఆ విషయంలో ముందుకు సాగుతారా? అంటూ ప్రశ్నించారు. హెచ్‌సీయూ మార్చుతామని ఇచ్చే లీకులు సైతం అనాలోచితంగా ఉన్నాయంటూ మండిపడ్డారు. ఈ విషయంలో కోర్టుకు వెళ్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తే చివాట్లు తప్పవని హెచ్చరించారు. కంచ గచ్చిబౌలి భూముల కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకున్నప్పుడే.. ప్రభుత్వ పెద్దలు ఆలోచన మార్చుకోవాల్సిందని హితవుపలికారు. విద్యార్థులు, ప్రజలను తక్కువ అంచనా వేయడం సరికాదని చెప్పుకొచ్చారు.

# అమరావతి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదనలో కదలిక

మొదటి పేజి తరువాయి



సంపద సృష్టి కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దే లక్ష్యంతో గతంలో టీడీపీ ప్రభుత్వం సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రతిపాదన తీసుకొచ్చింది. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా సీబీడీ పేరిట ఓ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ సైతం రూపొందించింది. దీన్ని డెవలప్?మెంట్ చేసేందుకు సింగపూర్ కన్సార్షియం ముందుకొచ్చింది. 2018 జూన్‌లో అమరావతి డెవలప్?మెంట్ కార్పొరేషన్ - సింగపూర్ కన్సార్షియం మధ్య ఒప్పందం కుదిరింది. 1691 ఎకరాల్లో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దశలవారీగా ఫేజ్ జీరో పేరిట దీన్ని అభివృద్ధి చేయాలని భావించారు. దీంట్లో వివిధ అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలను ఏర్పాటు చేయించే అంశంపై సింగపూర్ కన్సార్షియం ఒప్పందం చేసుకుంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలిసి ఓ వాహక సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తద్వారా దేశ విదేశాలకు చెందిన సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేయించేందుకు, పెట్టుబడులను ఆకర్షించాలని ?రెండుసార్లు జరిగిన ఒప్పందాల్లో అంగీకారం కుదిరింది. రాజధాని ప్రాంతం అభివృద్ధి : దీనిపై సింగపూర్ ప్రతినిధులు అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు అత్యున్నత స్థాయిలో జాయింట్ ఇంప్లిమెంటేషన్ వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుని సమీక్షించారు. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ నిర్మాణం ఫేజ్ జీరోతో ఆరంభమైతే ఆర్థిక, వాణిజ్య లావాదేవీలు పెద్దఎత్తున జరిగితే రాజధాని ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు భూమి విలువ బాగా పెరుగుతుందని అంచనాలు వేశారు. స్టార్టప్ ప్రాంతంగా కృష్ణానదీ తీర ప్రాంతంలోని 1691 ఎకరాలను సీఆర్డీఏ సింగపూర్ కన్సార్షియంకు అప్పగించింది. ఫేజ్ జీరో కింద 684 హెక్టార్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబడులు ఆకర్షించాలన్నది లక్ష్యం. ఇందుకోసం సింగపూర్ కన్సార్షియం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా ఓ ఇన్వెస్ట్?మెంట్ బోర్డును సింగపూర్ - అమరావతి ఇన్వెస్ట్?మెంట్ హోల్డింగ్స్ పేరిట ఏర్పాటు చేశాయి. అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్ పేరుతో ఓ జాయింట్ వెంచర్ సంస్థ ఏర్పాటు చేశారు. సింగపూర్ కన్సార్షియం- అమరావతి ఇన్వెస్ట్?మెంట్ హోల్డింగ్ మధ్య స్టార్టప్ ఏరియాలో 58:42 శాతంగా భాగస్వామ్యం ఉండేలా ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంస్థ రాయితీ ఒప్పందాన్ని కూడా చేసుకుంది. తొలిదశలో స్టార్టప్ ప్రాంతంలో 656 ఎకరాలు అభివృద్ధి చేయాలని భావించారు. ఇందుకు సంబంధించి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని సింగపూర్ కన్సార్షియంకు అభివృద్ధి ప్రాతిపదికన ఇచ్చేందుకు కూడా అంగీకారం కుదిరింది. ఇరవై చదరపు కిలోమీటర్ల సీడ్ డెవలప్‌మెంట్ ప్రాంతంలో దశలవారీగా అభివృద్ధి చేస్తామని సింగపూర్ కన్సార్షియం స్పష్టం చేసింది. 1691 ఎకరాల సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో పెట్టుబడులు ఆహ్వానించడంతో పాటు ఆర్థిక లావాదేవీల కేంద్రంగా మార్చేందుకు 20 ఏళ్ల సమయం పడుతుందని సింగపూర్ కన్సార్షియం అంచనా వేసింది. 2019లో అధికారం మారడంతో అమరావతిలో ఈ ప్రణాళికలన్ని మూలన పడ్డాయి. జగన్ అధికారంలోకి వస్తూనే ఈ అంకుర ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టును రద్దు చేశారు. 1691 ఎకరాల్లో స్టార్టప్ ఏరియా అభివృద్ధి కోసం అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సింగపూర్ కన్సార్షియం మూలధన పెట్టుబడిని కూడా వెనక్కి తీసుకునేలా చేశారు. స్విస్ ఛాలెంజ్ విధానంలో మాస్టర్ డెవలపర్‌గా సింగపూర్ కన్సార్షియం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనీయకుండా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ధ్వంసం చేసింది. అమరావతి డెవలప్‌మెంట్ పార్టనర్స్ వాహక సంస్థలో సింగపూర్ కన్సార్షియంకు 58 శాతం, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు 42 శాతం వాటా ఉంది. మూలధన వాటాగా సింగపూర్ కన్సార్షియం రూ.306 కోట్లు, ఏడీసీ రూ.222 కోట్లు పెట్టాల్సి ఉంది. అయితే రెండు సంస్థలూ రూ.78 కోట్లు, రూ.52 కోట్ల చొప్పున మాత్రమే మూలధన పెట్టుబడిగా ఉమ్మడి ఖాతాలో జమ చేశాయి. గత ప్రభుత్వ హయాంలో ఈ ఒప్పందం రద్దు కావడంతో ఆయా సంస్థలు తమ మూలధన పెట్టుబడిని వెనక్కి తీసుకున్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో ఈ స్టార్టప్ ఏరియా ప్రాజెక్టు ధ్వంసమైనా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అమరావతిలో ప్రాజెక్టులన్నీ మళ్లీ ఊపందుకున్నాయి. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించేలా స్టార్టప్ ఏరియాను పునరుద్ధరించనున్నట్టు సమాచారం. సింగపూర్ కన్సార్షియంతో చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించే అవకాశాలున్నాయి.

# మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ టిఫిన్ కూడా చెయ్యరు: మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజి తరువాయి



కేంద్రమంత్రనే విషయం మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారని, అమిత్ షా చెప్పులు మోసిన చరిత్ర బండి సంజయ్‌దంటూ మండిపడ్డారు. ఇవాళ (ఆదివారం) ఉదయం బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మహేశ్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు, సన్న బియ్యం, హెచ్‌సీయూ భూములు, తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ఆరోపణలు గుప్పించారు. ఈ మేరకు కౌంటర్ ఇస్తూ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా, చట్టబద్ధత కోసం వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చేలా ప్రధాని మోదీ ఒప్పించే దమ్ము బండి సంజయ్‌కు ఉందా?. ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బీజేపీ నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్?. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్.. జాతీయ పార్టీ. ఏదైనా సమష్టి నిర్ణయాలు ఉంటాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌తో బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకుంది.

### బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే..

ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బీఆర్ఎస్‌తో చీకటి ఒప్పందం చేసుకున్నారు. బండి సంజయ్‌లో రోజురోజుకూ అభద్రతా భావం పెరిగిపోతోంది. మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా బండి సంజయ్ కనీసం టిఫిన్ కూడా చెయ్యరు. సొంత పార్టీ కార్యకర్తలే ఆయన వైఖరిపై గుర్రుగా ఉన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రాదని తెలిసి సంజయ్ ఆగమాగం అయిపోతున్నారు. గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రినని మర్చిపోయి దిగజారి మాట్లాడుతున్నారు. బీజేపీలో ఉనికి కోసం ఆయన ఆరాట పడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కేంద్రమంత్రికి కనిపించకపోవడం విడ్డూరం. సుదీర్ఘ కాలం గడిచినా బీజేపీ జాతీయ అధ్యక్షుడిని నియమించుకోలేని బీజేపీకి కాంగ్రెస్ హైకమాండ్ గురించి మాట్లాడే హక్కు లేదు.

### రేవంత్ రెడ్డికి పూర్తి పట్టుంది..

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి పూర్తి పట్టు సాధించారు కాబట్టే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిందనే విషయం అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడుతున్నారు. హెచ్‌సీయూ అంశం ఉన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. ప్రభుత్వం కమిటీ సైతం వేసింది. రాజకీయ అవసరాల కోసం ఆయన మాట్లాడడం సమంజసం కాదు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి వక్ఫ్ బోర్డు బిల్లుపై కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. కార్పొరేట్ సంస్థలను బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్‌గా నిలిచింది. సన్న బియ్యం కేంద్రం ఇస్తోందని బండి సంజయ్ ప్రచారం చేస్తున్నారు. అలా అయితే దేశం మొత్తం ఇవ్వొచ్చు కదా?. సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. దేశ చరిత్రలో నిలిచిపోయే కులగణన, బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యంను కాంగ్రెస్ హయంలో అమలు అయ్యాయని" చెప్పారు.

# అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తి గుడిసె వాసులకు ఇంటి నెంబర్లు కరెంటు ఇవ్వాలి బహుజన రాజ్యాధికార పార్టీ డిమాండ్

**నర్సంపేట తెలంగాణ సేన న్యూస్ :** ఆదివారం రోజున ఆధ్వర్యంలో నర్సంపేటలి తహసిల్దార్ కార్యాలయం పాతవద్ద నిర్వహించిరిలే దీక్షలు 13రోజు చేరుకోవడం జరిగింది దీక్షకి.సభాధ్యక్షులుగా దళితరత్న కల్లేపల్లిప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నిర్వహించగా ముఖ్య అతిథులుగా జన్ను సాంబయ్య బహుజన రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కన్వీనర్ బుర్రి సాగర్ రాష్ట్ర కో కన్వీనర్ శ్రీరాములు పైడి కో కన్వీనరఅంకేశ్వర రమేష్ కో కన్వీనర్ అందేరవి ప్రజా దండోరా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు. తడుగులవిజయ్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ నగరంలోని.గరీబస్తీగుడిశ వాసులకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ బహుజన రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది గుడిసె వాసుల పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటాం అని పిలుపునిచ్చారు.నిలువనీడలేనిగుడిసె వాసులకు కరెంటు సౌకర్యం కల్పించాలి.గుడిసెలుకు పట్టాలుఇచ్చికాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి. నర్సంపేట పట్టణంలో నిలువ.నీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు




ఏర్పరచుకొని నాలుగు సంవత్సరాలుగా కావస్తుంది కాలనీలో కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే గుర్తించి కాలనీకి సౌకర్యం కల్పించారు. కరెంటు మంచినీళ్లు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించక పోవడం అన్యాయం అన్నారు గుడిసె వాసుల పోరాటానికి మా పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ప్రత్యక్ష పోరాటాల్లో అండగా ఉండి పోరాటం చేస్తాం అని అన్నారు అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తి లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదలస్వాధీనంలోనిప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతాయని తెలిపారు. వరంగల్ రోడ్ లోని 813 సర్వేనెంబర్ పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర గరీబస్తికాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షల్లో కూర్చున్న బహుజన రాజ్యాధికార పార్టీ ప్రతినిధులుపీసేటి రజిత తణుకులశ్రీకాంత్ ఎండి సాహెబ్ బాణాల మరియా దేవేంద్ర మౌనిక రాంజీ స్వామి మల్లయ్య వేణు సారమ్మ సరోజన స్వరూప జయ శారద సుధాకర్ ఉప్పన్నరాములు సమ్మక్క సరస్వతి సుధారాణి స్వరూప నిర్మల వనజ నాగలక్ష్మి రాజమణి చక్రపాణి వేణు సుధాకర్ శ్రీకాంత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా పానకం, దుస్తులు పంపిణి



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ నగరంలో పండుగను జరుపుకోలేని అనాధలు, నిరాశ్రయులకు పానకం, దుస్తులు అందించి, పాదాచారులు, వాహనదారులకు పానకాన్ని పంపిణి చేసాము. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు ఆంజనేయులు మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం మానవ జీవితానికి ఆదర్శం



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 06 (తెలంగాణ సేన) :** ఖండ కార్యవాహ ఓరగంటి ఇస్తారి ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో శ్రీరామ నవమి మరియు శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వక్తగా పాల్గొన్న ఖండ కార్యవాహ శ్రీ ఒరగంటి ఇస్తారి గారు మాట్లాడుతూ శ్రీ రాముని జీవితం నేటి మానవ సమాజానికి ఆదర్శంగా తీసుకొని జీవించాలని,నేటి సమాజంలో జరుగుతున్న అమానవీయ సంఘటనలు, అరాచకాలను, పీడనలను రూపు మాపడానికి శ్రీరాముని బాటలో నడవాలని అన్నారు.ఒక కొడుకుగా, అన్నగా, భర్తగా, నాయకునిగా, స్నేహితునిగా శ్రీరాముని జీవితం ఆదర్శం అన్నారు.అలాంటి పవిత్రమైన శ్రీరామ నవమి రోజున శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావం చెంది నేడు అనేక చోట్ల శిశుమందిరాలలో శ్రీరాముని జీవిత విలువలను సదాచారం సబ్జెక్టులో విద్యార్థులకు విలువలు పెంపొందించే ప్రయత్నం జరుగుతున్నది అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి దేవర్ల సంతోష్ గారు,సామంపెల్లి సుదర్శన్ గారు,మిట్టపల్లి దత్తాత్రేయ గారు,ఉత్తర్వార్ రాజేందర్ గారు, అన్నెల లక్ష్మణ్ గారు, ప్రదానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్, ఆచార్యులు గాయత్రి,భారతి, సౌందర్య,కావ్య పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**నర్సంపేట తెలంగాణ సేన న్యూస్ :** ఏజెన్సీ రెన్యువల్ సమయం అయిపోయిందని తొలగించడం అన్యాయం జిల్లా ఆస్పత్రిలో కొత్తగా మంజూరైన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టుల్లో సీనియార్టీ ప్రకారం వీరిని నియమించాలి. వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో తీసుకోవాలని జీవో 45 (2022) ఉన్న రాజకీయ ఒత్తిడితో పట్టించుకోని అధికారులు కొత్తగా రిక్రూట్ చేసే పోస్టుల్లో అవినీతి లేకుండా పారదర్శకంగా నియమించాలి.ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అండగా ఉంటుంది.జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాల నుండి విధులు నివర్తిస్తున్న 15 మంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో విధులను నిర్వర్తించుటకు తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. గత 20 సంవత్సరాల నుండి ఏరియా ఆసుపత్రిలో వైద్య విధాన పరిషత్ పరిధిలో తదితర విభాగాల్లో అమ్మ ఏజెన్సీ క్రింద పనిచేస్తూ విధులు నిర్వర్తిస్తూ వచ్చే చాలీచాలని జీతాలతో కుటుంబాలను గడిపారని ఇప్పుడు జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయి మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకున్న తర్వాత మెడికల్ కళాశాల మరియు జిల్లా ఆస్పత్రిలో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు సుమారు 150 కి పైగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టులు కూడా మంజూరయ్యాయి. అట్టి పోస్టుల్లోకి సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోకుండా మీ ఏజెన్సీ రెన్యువల్ సమయము అయిపోయిందనె నేపంతో మరియు మీ ఏజెన్సీ జిల్లా ఆసుపత్రి పరిధిలోకి రాదని విధులనుండి తొలగించడం అన్యాయమని ఒకవైపు వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను అప్ గ్రేడ్ అయినా జిల్లా ఆస్పత్రిలో వీరిని కొనసాగించాలని జీవో 45, 2022



సంవత్సరంలోనే మెడికల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన రాజకీయ ఒత్తిడితో ఆ జీవోను పట్టించుకో వడంలేదని ఫలితంగా ఇప్పుడు కార్మిక కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని కొత్తగా మంజూరైన 150 పోస్టులలో ఏజెన్సీ వారు పారదర్శకంగా నియమాకాలు చేపట్టకుండా తమకు అనుకూలంగా ఉన్నవారిని రాజకీయ ఒత్తిడితో అవినీతికి పాల్పడుతున్న ఆరోపణలు ఉన్నాయని పాత 15 మందిని కొనసాగిస్తే వారికి వచ్చే ముడుపులు రావని దురుద్దేశంతో వీరిని తొలగించడం అన్యాయమని అన్నారు. జిల్లా కలెక్టర్ డీఎంఈ గార్లు స్పందించి చొరవ చూపి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని వారికి అండగా బి.ఆర్.టి.యు జిల్లా కమిటీ ఉంటుందని అన్నారు.

## దళితుల హక్కులు, అభ్యున్నతి కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ : సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్

**కంటోన్మెంట్ తెలంగాణ సేనా న్యూస్ 6 :** దేశంలో దళితుల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఆలయ మాజీ ఛైర్మన్ చిర్రాబోయిన సంతోష్ యాదవ్ అన్నారు. శనివారం మారేడ్ పల్లి లోని అంబేద్కర్ నగర్ బస్తీ లో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన




చిత్రపటానికి సంతోష్ యాదవ్ పూలమాల వేసి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...బాబు జగ్జీవన్ రామ్ గారు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడని అన్నారు.సాధారణ దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని అన్నారు. 50 ఏళ్ల పాటు చట్ట సభలో ఉండి 30 ఏళ్లకు పైగా క్యాబినెట్ మినిస్టర్ గా ఉండి ఆయన దేశానికి చేసిన సేవ మరువలేనిదని అన్నారు. తెలంగాణ లోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తుందని అన్నారు. ఎన్నడూ ఎవరూ చేయలేని విధంగా చరిత్ర లో నిలిచిపోయే ఎస్సీ వర్గీకరణను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అన్నా రు. బడ్జెట్ లో ఎస్సీ సంక్షేమం కోసమే 13 శాతానికి పైగా 40.2 వేల కోట్ల నిధులు కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పరుశురాం, కంసారీ బాబు, శివకుమార్, ఆశీర్వాదం, హరికృష్ణ, అశోక్, చింటూ, జాన్, లింగం, డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 6 :** శ్రీ రామ నవమి సందర్బంగా ముషీరాబాద్ చౌరస్తాలో జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు జి పవన్ కుమార్ గౌడ్ తో కలిసి పల్లకి సేవ లో పాల్గొన్నారు. కార్పొరేటర్ కుర్మ హేమలత, ఆలయ ఈవో సత్యమూర్తి, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ముక్క శీను తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ కాలనీలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు






**గుడిమల్కాపూర్, తెలంగాణ సేన :** గుడిమల్కాపూర్ ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు భారీ ఎత్తున హాజరై స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు ఉషోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలకు హాజరైన ఉషోదయ కాలనీ ప్రెసిడెంట్ వి.భూజేందర్ కుమార్,వైస్ ప్రెసిడెంట్స్ వి లక్ష్మి,గోవిండ్లాల్ కార్యా,ప్రధాన కార్యదర్శి,ఎల్. సుధీర్, కోశాధికారి, ఎ.ఆనంద్ మోహన్, కార్యదర్శి, ఎ.జయప్రకాష్ ,సాంస్కృతిక కార్యదర్శి,ఎల్. త్రినాథ్ రావు,స్పోర్ట్స్ సెక్రటరీ ఎ.అన్ను ఆనంద్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు సి. భాస్కర్ రావు,లాలితా,పి. సుబ్బా రావు , శివ రెడ్డి,ఎన్. విస్వేశ్వర రావు,హనీఫ్జి,కె. చంద్ర సేఖర్,పి. హనుమంత రెడ్డి,టి. కృష్ణ,ఎండి. అబ్దుల్ హక్,కె. రమణ మోహన్,జి. అనురాధ. ఉషోదయ కాలనీ వాసులు తదితరులు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

గుండెబోయిన నాగమణి

మహిళ మోర్చ అధ్యక్షురాలు – మహబూబాబాద్ జిల్లా



**మహబూబాబాద్ డివిజన్ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గం గార్ల మండల పరిధిలో సీతంపేట గ్రామంలో జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు శ్రీమతి గుండెబోయిన నాగమణి గారి ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ... భారతీయ జనతాపార్టీ ....భారత దేశ హిందువుల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ సంస్థగా ప్రస్తావన ప్రారంభించి సంఘ్ పరివార్ గా ,జనతా పార్టీ గా కోనసాగుతు 1980 లో ఆటల్ బిహారి వాజపేయి,%లా.ఖ% అద్వానీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీగా ఏర్పడింది .రెండు స్థానాలతో ప్రస్థావన ప్రారంభించి 45 సంవత్సరాలలోనే దేశం మొత్తం వ్యాపించి నేడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు ఉన్న పార్టీగా ఏర్పడి ,నేడు దేశంలో మోడి నాయకత్వంలో తిరుగు లేని శక్తిగా ఆవిర్భవించినది అని చేప్పటం జరిగింది.2029 జరిగే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నే అధికారంలోకి వస్తుందని చెప్పారు .నేడు తెలంగాణలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు పెలం నుండి పోయ్యిలో పడిన చందంగా కాంగ్రెస్ పాలన ఉన్నదని హెద్దేవ చేశారు . తెలంగాణలో భవిష్యత్ బిజెపి కే ఉన్నదని ,ప్రజలు బిజెపిని అధరించి ఒక్క సారి అవకాశం ఇస్తే ప్రజల వద్దకు పాలన తీసుకు వస్తామని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో సీతంపేట బుత్ అధ్యక్షులు పూనెం రాంబాబు,గార్ల మండల గిరిజన మోర్చ అధ్యక్షులు వాంకుడోత్ వీర్యా నాయక్ ,ఈసం ప్రదీప్ , పూర్ణ, రాజు, రవి ,పాపయ్య, నాగేంద్రబాబు,నవిన్, తదితరులు పాల్గొన్నారు.

# గోకవరంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ సేనా న్యూస్ 6 :** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గోకవరంలో ఘనంగా నిర్వహించారు గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు బిజెపి సీనియర్ నాయకులు ఏపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రైల్వే బోర్డ్ మెంబర్ బత్తుల వెంకన్న బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మట్ట మంగరాజుమాట్లాడుతూ 1980లో ఏప్రిల్ 6వ తారీకు న పార్టీ ఆవిర్భవించి అంచెలంచెలుగా ఎదిగి దేశంలోనే అతిపెద్ద పార్టీగా వరుసగా విజయాలు సాధిస్తూ దేశ చరిత్రలో అనేక సంచలనాత్మక దృఢ నిర్ణయాలు తీసుకుని దేశాన్ని ముందుకు నడిపిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ బిజెపి ఒక విలక్షణమైన పార్టీ అని ఈ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదగాలి అంటే నిబద్ధత, క్రమశిక్షణ, విధేయత, ముఖ్యమని పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే నాయకులకు పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని అందుకు ఉదాహరణ పార్టీ



ఆవిర్భావము నుండి పార్టీలో నిబద్ధతగల నాయకుడిగా పని చేసిన సోము వీర్రాజు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా జాతీయ కార్యవర్గ సభ్యులుగా గతంలో ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసి పార్టీకి విస్తృతంగా సేవలు అందించిన ఫలితంగా తాజాగా మళ్లీ ఎమ్మెల్సీ పదవి ఆయనను వరించిందని అదేవిధంగా సుమారు నాలుగు దశాబ్దాలుగా పార్టీకి సేవలందించిన మట్ట మంగరాజును రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించిందని ఈ పార్టీలో వారసత్వ రాజకీయాలకు అనువంశిక పాలనకు తావు లేదని కష్టపడి పని చేసే వారికి నిబద్ధత కలిగిన వారికి క్రమశిక్షణ కలిగిన వారికి గుర్తింపు గౌరవం లభిస్తాయని చెప్పడానికి సోము వీర్రాజు ,మట్ట మంగరాజు లను పదవులు వరించడమే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపిజగ్గంపేట నియోజకవర్గం కో కన్వీనర్ కోన సురేష్, జగ్గంపేట నియోజకవర్గ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ కాకి మణికంఠమండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి బాపన దొర, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ముక్క శ్రీను, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, ముమ్మిడివరపు రామకృష్ణ, కుసుమంచి నాగేశ్వరరావు, పిల్లా సత్యనారాయణ, పిల్ల గంగాధరం, కటకం బూరయ్య, మండిగ వెంకన్న దొర, ఏగి సాంబశివ, ఏగిదుర్గాదేవి, పసల గణేష్, లంక సత్తిబాబు, వలసాల చెన్నారావు, దేశాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆష్టాలో సైతం అట్టహాసంగా రామనవమి





**ముధోల్: ఏప్రిల్06:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ మండలంలోని అష్టా గ్రామంలో ఇటీవల వెలిసిన రామాలయంలో రామనవమి వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు.ఆష్టా గ్రామంలో వెలిసిన రామాలయం ఆలయ కమిటీ నిర్వాహకులు ,గ్రామస్తుల సమిష్టి కృషితో అతి తక్కువ రోజుల్లో ఎంతో ప్రాధాన్యత లభించింది.శ్రీరామనవమిని పురస్కరించుకుని వేద పండితుల మధ్య ఎంతో మంది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణం గావించారు.రామాలయ ప్రాంగణం అంతా భక్తి గీతాలతో మార్మోగింది.రాముని దర్శనం కొరకు భక్తులు ఇతర ప్రాంతాల నుండి వచ్చి దేవుని అనుగ్రహం పొందారు.అదేవిధంగా మండలంలోని ఏడ్బిడ్ గ్రామంలోని రామాలయంలో రామనవమి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డినిని ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి,కమిటీ సభ్యులు రావుల శ్రీనివాస్,అశోక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని

**తెలంగాణ సేనా న్యూస్ 6 :** బీజేపీ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయిందిముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారారు.జన్ పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారు.మంత్రివర్గంలో ఎవరుండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం,మంత్రివర్గ విస్తరణ సీఎం విచక్షణాధికారం కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటు,తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారు పాలనపై సీఎంకు పట్టులేకుండా పోయింది హెచ్ సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్,బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలనుకుంటన్నయ్హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి దేశ ద్రోహ పార్టీ మజ్లిస్ దేశభక్తి పార్టీ బీజేపీ,హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి




ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలి.సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉంది బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్,బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనయ్ చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరైనయ్ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రెండు పార్టీలు కలిసే ఓటేసినయ్ దేశ ప్రజలకు,కార్యకర్తలందరికీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు 45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు,అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ.జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది.2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది.16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తున్నం.ప్రభుత్వం మోదీదే సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ.10 లే రూ.10లకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా? ఆ విషయాన్ని తెలుసుకుని మంత్రులు,కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిది అట్లాంటప్పుడు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో ఎందుకు పెట్టకూడదు?బీజేపీ కార్యకర్తలారా గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు రేషన్ బియ్యంపై వాస్తవాలు వివరించండి.వడ్ల కొనుగోలు నుండి బియ్యం దాకా ప్రతి పైసా కేంద్రమే చెల్లిస్తోంది గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ఎవరు చెల్లిస్తున్నారో చెప్పాలన్నారు.

## రెజిమెంటల్ బజార్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**కంటోన్మెంట్ తెలంగాణ సేనా న్యూస్ 6 :** రెజిమెంటల్ బజార్ లో లాల్ తాలీం గల్లీ లో ఆదివారం శ్రీరామ నవమి ని వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఆలయ మాజీ చైర్మన్ సి. సంతోష్ యాదవ్



దంపతులు హాజరై కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంతోష్ యాదవ్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# రూపీ @84.91

ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ

మరో 11 పైసలు పతనం



రూపాయి విలువ మరింత క్షీణించింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపీ మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే మరో 11 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా 84.91 స్థాయికి పతనమైంది. పెరిగిన అమెరికా బాండ్ ఈల్డ్స్, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్.. రూపీని కూలదోశాయని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇక ఉదయం ఆరంభంలో రూపీ ట్రేడింగ్ 84.83 వద్ద మొదలైంది. ఈ క్రమంలోనే ఒకానొక దశలో 84.93 స్థాయికి తగ్గింది. అయితే చివర్లో కాస్త కోలుకొని 84.91 వద్ద స్థిరపడింది. శుక్రవారం కూడా రూపాయి 8 పైసలు కోల్పోయి రికార్డు స్థాయిలో 84.80 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. కాగా, గతకొద్ది రోజులుగా ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ ముందు రూపాయి వెలవెలబోతూనే ఉన్నది. దీంతో దేశీయ దిగుమతులు భారంగా మారుతున్నాయి. పరిస్థితులు మరింత దిగజారకుండా రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# తగ్గిన బంగారం మెరుపులు

మరో రూ.1,150 దిగిన తులం ధర



బంగారం ధరలు క్రమంగా దిగొచ్చాయి. దేశీయంగా పెళ్లిళ్ల సీజన్ ముగియడం, స్టాకిస్టులు, రిటైలర్లు అమ్మకాలకు మొగ్గుచూపడంతో వరుసగా రెండోరోజు సోమవారం కూడా ధరలు భారీగా తగ్గాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,150 తగ్గి రూ.79 వేల దిగువకు పడిపోయి రూ.78, 350 వద్ద ముగిసింది. అంతకుముందు ఇది రూ.79,500గా ఉన్నది. బంగారంతో పాటు వెండి కూడా తగ్గింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి రూ.300 దిగి రూ.92,500గా నమోదైంది. గత రెండు సెషన్లలో కిలో వెండి ఏకంగా రూ.4,500 తగ్గినట్లు అయింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ నూతన ఆర్థిక సంస్కరణలతో కొనుగోలుదారుల్లో అనిశ్చిత పరిస్థితి నెలకొన్నదని, దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడం ధరలు తగ్గాయని ట్రేడర్ వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,678.50 డాలర్లకు చేరుకోగా, వెండి 31.11 డాలర్ల వద్ద ఉన్నది.

# చుట్టుముట్టిన ఫెడ్ భయాలు

సెన్సెక్స్ 385, నిఫ్టీ 100 పాయింట్ల పతనం




దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాలోకి జారుకున్నాయి. ఈ వారంలో వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉండటంతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఫలితంగా ఐటీ, మెటల్ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సెన్సెక్స్ 82 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. వీటికితోడు చైనా ఆర్థిక వ్యవస్థ మరింత బలహీనపడుతుండటం, రూపాయి మారకం విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో మదుపరుల్లో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో ఒక దశలో 600 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 384.55 పాయింట్లు కోల్పోయి 81,748.57 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 100 పాయింట్లు కోల్పోయి 24,668.25 వద్ద ముగిసింది. ఆసియా, యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకోగా, అమెరికా ఫెడ్ సమావేశం నిర్ణయం కోసం మదుపరులు వేచి చూసే ధోరణి అవలంభించడం వల్లనే సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో టైటాన్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఎన్‌టీపీసీ, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌యూఎల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు నష్టపోయాయి.

# 40 శాతానికి పైగా రిటర్న్స్ అందించిన ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ఇవే..!




ప్రతి ఒక్కరూ తమ కుటుంబం, పిల్లల అవసరాల కోసం తమ ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేస్తుంటారు. అలా పొదుపు చేసిన మొత్తం వేర్వేరు పెట్టుబడి, మదుపు పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తారు. ప్రత్యేకించి పిల్లల ఉన్నత విద్యాభ్యాసం, ఆడపిల్లల పెండ్లిండ్ల కోసం ఈ [illegible] కొనసాగుతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్, మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీ మార్కెట్లు, బంగారం కొనుగోళ్లు, రియాల్టీ రంగంలో పెట్టుబడులు పెడుతుంటారు. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) కింద ప్రతి నెలా క్రమం తప్పకుండా మదుపు చేస్తే గడువు ముగిసే నాటికి మంచి రిటర్న్స్ ఇస్తాయి. 2024లో సుమారు 10 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఎస్ఐపీ పెట్టుబడులపై 40 శాతానికి పైగా రిటర్న్స్ అందించాయి. 150కి పైగా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ 20 శాతానికి పైగా రిటర్న్స్ అందించాయి. ఈ ఏడాది కాలంలో ఇన్వెస్టర్లు 268 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ పెట్టుబడులు పెట్టారు. మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్స్‌లో నాలుగు టాప్ స్కీమ్స్ ఇందులో చోటు దక్కించుకున్నాయి. మోతీలాల్ ఓస్వాల్ మిడ్ క్యాప్ ఫండ్ 60.78 శాతం, మోతీలాల్ ఓస్వాల్ స్మాల్ క్యాప్ ఫండ్ 54.72 శాతం రిటర్న్స్ అందించాయి. మోతీలాల్ ఓస్వాల్ ఈఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ 49.23 శాతం, మోతీలాల్ ఓస్వాల్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ 48.72 శాతం రిటర్న్స్ ఇచ్చాయి. ఇన్వెస్టర్లకు బంధన్ స్మాల్ క్యాప్ ఫండ్ 46.44 శాతం రిటర్న్స్ ఇచ్చింది. మోతీలాల్ ఓస్వాల్ ఫ్లెక్సి క్యాప్ ఫండ్ లో పెట్టుబడులపై 45.99 శాతం రిటర్న్స్ వచ్చాయి. ఇన్ వెస్కో మ్యూచువల్ ఫండ్ లో మూడు స్కీమ్స్ మంచి రిటర్న్స్ అందించాయి. ఇన్వెస్కో ఇండియా మిడ్‌క్యాప్ ఫండ్ 45.06 శాతం, ఇన్ వెస్కో ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ 42.29, ఇన్వెస్కో ఇండియా ఫోకస్డ్ ఫండ్ 40.88 శాతం రిటర్న్స్ ఇచ్చాయి. ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ స్మాల్ క్యాప్ ఫండ్ 40.03 శాతం రిటర్న్స్ అందించింది. మరో 258 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ -0.98 శాతం నుంచి 39.84 శాతం మధ్య రిటర్న్స్ అందించాయి.

# ఎడాపెడా రైటాఫ్‌లు






**పదేండ్లలో రూ.12.3 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేసిన బ్యాంకులు**
**ఒక్క ఏడాదిలోనే రూ.2.4 లక్షల కోట్ల లోన్లు తొలగింపు**
**అగ్రస్థానంలో నిలిచిన సర్కారీ బ్యాంక్ ఎస్బీఐ**
**పార్లమెంట్‌లో వెల్లడించిన కేంద్రం**
**మొండి బకాయిల ఊబిలో భారతీయ బ్యాంకింగ్ రంగం కూలబడింది.**
**గడిచిన పదేండ్లలో ఆయా బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.12 లక్షల కోట్లపైనే మరి.**
**పార్లమెంట్ సాక్షిగా నరేంద్ర మోదీ సర్కారు చేసిన ఈ ప్రకటన.. దేశంలో బ్యాంకుల అవస్థలకు అద్దం పడుతున్నదిప్పుడు.**

భారతీయ బ్యాంకింగ్ రంగం మెడకు నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ లేదా మొండి బకాయిలు) గుదిబండలా తయారయ్యాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రధానమైన వాణిజ్య బ్యాంకులు గత పదేండ్లలో వదిలించుకున్న ఎన్‌పీఏల తీరే ఇందుకు నిదర్శనం. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచి ఏకంగా రూ.12 లక్షల కోట్లకుపైగా లోన్లను బ్యాంకర్లు రైటాఫ్ చేశారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు దేశీయ కమర్షియల్ బ్యాంకులు రూ.12.3 లక్షల కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి తొలగించినట్టు తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

### రూ.6.5 లక్షల కోట్లు...

గడిచిన ఐదేండ్లలో బ్యాంకుల్లో జరిగిన రైటాఫ్‌ల్లో అత్యధికం ప్రభుత్వ బ్యాంకులు చేసినవే కావడం గమనార్హం. ఏకంగా రూ.6.5 లక్షల కోట్ల లోన్లను ఎన్‌పీఏలుగా నిర్ధారించి ఖాతా పుస్తకాల నుంచి తీసేశాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24) బ్యాంకు రుణాల్లో ఒక శాతం రైటాఫ్‌ల కిందికే పోయాయి. ఈ నేపథ్యంలోనే కొత్త రుణాల్లో ప్రభుత్వ బ్యాంకుల వాటా 51 శాతానికి పడిపోయింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 54 శాతంగా ఉన్నది. మరోవైపు ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి ప్రభుత్వ బ్యాంకుల మొత్తం రుణాల్లో స్థూల నిరర్థక ఆస్తులు 3.01 శాతానికి పెరిగాయి. ప్రైవేట్ బ్యాంకుల్లో ఇవి 1.86 శాతమే.

### ఎస్బీఐ టాప్...

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. లోన్ రైటాఫ్‌ల్లో టాప్‌లో ఉన్నది. గత పదేండ్లలో ఎస్బీఐ తమ ఖాతా పుస్తకాల నుంచి తీసేసిన రుణాల విలువ రూ.2 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రూ.94,702 కోట్లతో కొనసాగుతున్నది. కాగా, లోన్ రైటాఫ్ అంటే రుణాలను తీసుకున్నవారిని పూర్తిగా వదిలేయడం కాదని, వారి నుంచి రుణ బకాయిలను వసూలు చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి చెప్తున్నారు. రికవరీ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని అంటున్నారు. అయితే ఇచ్చిన రుణం, దానిపై వడ్డీ మొత్తాల్లో ఎంతో కొంతే చివరకు తిరిగొస్తుందని, కొన్ని కేసుల్లో బ్యాంకులు పెద్ద ఎత్తున నష్టపోయిన సందర్భాలూ ఉంటున్నాయని బ్యాంకింగ్ ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. కోర్టులు, డెట్ రికవరీ ట్రిబ్యునళ్లు, సెటిల్మెంట్లు ఇలా అనేక ఖర్చుల్ని బ్యాంకులు భరించాల్సి వస్తున్నదని కూడా గుర్తుచేస్తున్నారు.

### ఇదీ సంగతి..

సామాన్యులు, సగటు వేతన జీవులు, చిరు వ్యాపారులు రుణాల కోసం వెళ్తే లక్ష ప్రశ్నలతో, సవాలక్ష విచారణలు, పరిశీలనలు చేస్తున్న బ్యాంకులు.. కార్పొరేట్లకు మాత్రం రెడ్ కార్పెట్ పరుస్తున్నాయి. అడిగిందే ఆలస్యం కోట్ల రూపాయల్లో లోన్లను మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వాలు సైతం ఇందుకు వంత పాడుతున్నాయి. చివరకు తీర్చలేమని వారు చేతులెత్తేస్తే.. దివాలా ముసుగులో బ్యాంకర్లూ ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతున్నది. అవును.. బ్యాంకులు రైటాఫ్ పేరిట ఖాతా పుస్తకాలను క్లీన్ చేసుకుంటున్న రుణాల్లో బడా వ్యాపార, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు పొందిన రుణాలే ఎక్కువ మరి. నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా తదితర కేసులే ఇందుకు ఉదాహరణ. బ్యాంకులను మోసం చేసి వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని వీరంతా దేశం విడిచి పారిపోయిన సంగతి విదితమే. ఈ కేసులను సీబీఐ, ఈడీలు విచారిస్తుండగా.. విదేశీ కోర్టుల్లో న్యాయం కోసం పోరాడాల్సిన దుస్థితి నెలకొన్నది. 2018-19లో గరిష్ఠంగా రూ.2.4 లక్షల కోట్ల రుణాల రైటాఫ్. 2023-24లో 1.7 లక్షల కోట్లు. కొత్తగా రుణాలనిచ్చేందుకు వెనుకాడుతున్న ప్రభుత్వ బ్యాంకులు. ఈ సెప్టెంబర్ 30నాటికి పీఎస్‌బీల జీఎన్‌పీఏ రూ.3,16,331 కోట్లు. ప్రైవేట్ బ్యాంకుల్లో 1,34,339 కోట్లే. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య ప్రభుత్వ బ్యాంకుల లోన్ రైటాఫ్ రూ.42,000 కోట్లు.

# ఎగుమతులు బెదుర్స్

## నవంబర్‌లో 5 శాతం తగ్గిన ఎక్స్‌పోర్ట్స్




దేశీయ ఎగుమతులు మళ్లీ నీరసించాయి. అక్టోబర్ నెలలో రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న ఎగమతులు ఆ మరుసటి నెలలో ప్రతికూలానికి పడిపోయాయి. గత నెలలో ఎగుమతుల్లో వృద్ధి మైనస్ 4.85 శాతం తగ్గి 32.11 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 27 శాతం ఎగబాకి 69.95 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వంటనూనెలు, ఎరువులు, పసిడి, వెండి దిగుమతులు పుంజుకోవడంతో వాణిజ్యలోటు చారిత్రక గరిష్ఠ స్థాయి 37.48 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ సందర్భంగా వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ మాట్లాడుతూ..చమురు ధరల్లో హెచ్చుతగ్గుదలు కారణంగా ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపాయన్నారు. గత నెలలో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 50 శాతం తగ్గి 3.71 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. చమురేతర ఉత్పత్తుల ఎగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయని, దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఎగుమతులు 800 బిలియన్ డాలర్లు అధిగమించే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

### పసిడి దిగుమతులు హైజంప్...

పసిడి దిగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత నెలలో భారత్ 14.86 బిలియన్ డాలర్ల విలువైన పసిడి దిగుమతైంది. క్రితం ఏడాది ఇదే నెలలో చేసుకున్న 3.44 బిలియన్ డాలర్లతో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగింది. ముఖ్యంగా పండుగ సీజన్‌తోపాటు పెళ్లిళ్ల సీజన్ కూడా తోడవడంతో బంగారానికి అనూహ్యంగా డిమాండ్ నెలకొన్నదని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు పసిడి దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 49 శాతం ఎగబాకి 49 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గతేడాది ఇది 32.93 బిలియన్ డాలర్లుగా ఉన్నది. బంగారం 25 శాతం వార్షిక రిటర్నులు పంచింది. ప్రస్తుతేడాది అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఆస్తులు ఇదే కావడం విశేషం. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, బ్యాంకుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటం, పుత్తడిపై దిగుమతి సుంకాలు తగ్గించడం కూడా డిమాండ్ పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషించింది. ప్రస్తుతేడాది బంగారం ధర 23 శాతం ఎగబాకి రూ.78,350కి చేరుకున్నది. ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలంలో ఎగుమతులు 2.17 శాతం పెరిగి 284.31 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 8.35 శాతం ఎగబాకి 486.73 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దీంతో వాణిజ్యలోటు 202.42 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అంతక్రితం ఏడాది ఇది 170.98 బిలియన్ డాలర్లు. గత నెలలో సర్వీసుల ఎగుమతులు 28.11 బిలియన్ డాలర్ల నుంచి 35.67 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. క్రూడాయిల్ దిగుమతులు 7.9 శాతం అధికమై 16.11 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

# వ్యాపారాల్లో సవాళ్లు.. 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి అంబానీ.. అదానీ ఔట్..!




భారతీయ బిలియనీర్లు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ సంపద తగ్గిపోయింది. వారిద్దరూ 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి ఔటయ్యారని బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ పేర్కొంది. వ్యాపార పరంగా వారిద్దరికి ఎదురైన సవాళ్లే కారణమని వెల్లడించింది. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద గత జూలైలో 120.8 బిలియన్ డాలర్లయితే, ఈ నెల 13 కల్లా 96.7 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. రిలయన్స్ అనుబంధ రిటైల్, ఎనర్జీ రంగాలు ఆశించిన మేరకు రాణించకపోవడంతో ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద తగ్గిందని బ్లూంబర్గ్ బిలియనీర్స్ తెలిపింది. ఇక అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్ల నుంచి 82.1 బిలియన్ డాలర్లకు దిగి వచ్చింది. సౌర విద్యుత్ సరఫరా ఒప్పందాల కోసం భారత్ లోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు ముడుపులు ఇచ్చారని అమెరికాలో కేసు నమోదు కావడంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనం అయ్యాయి. అంతకు ముందు అమెరికా షార్ట్ షెల్లింగ్ సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ కూడా అదానీ గ్రూప్ సంస్థలపై ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ తన కంపెనీల షేర్ల విలువ కృత్రిమంగా పెంచిందని హిండెన్ బర్గ్ తెలిపింది. గౌతం అదానీ, ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద నష్టపోయినా, దేశంలోని టాప్-20 బిలియనీర్ల సంపద 67.3 బిలియన్ డాలర్లు వృద్ధి చెందడం గమనార్హం. వారిలో ప్రముఖ పారిశ్రామికవేత్త శివ్ నాడార్ 10.8 బిలియన్ డాలర్లు, ఉక్కు పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్ 10.1 బిలియన్ డాలర్ల సంపద పెంచుకున్నారు.వ్యాపారాల్లో సవాళ్లు.. 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి అంబానీ.. అదానీ ఔట్..!

భారతీయ బిలియనీర్లు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ సంపద తగ్గిపోయింది. వారిద్దరూ 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి ఔటయ్యారని బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ పేర్కొంది. వ్యాపార పరంగా వారిద్దరికి ఎదురైన సవాళ్లే కారణమని వెల్లడించింది. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద గత జూలైలో 120.8 బిలియన్ డాలర్లయితే, ఈ నెల 13 కల్లా 96.7 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. రిలయన్స్ అనుబంధ రిటైల్, ఎనర్జీ రంగాలు ఆశించిన మేరకు రాణించక పోవడంతో ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద తగ్గిందని బ్లూంబర్గ్ బిలియనీర్స్ తెలిపింది. ఇక అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్ల నుంచి 82.1 బిలియన్ డాలర్లకు దిగి వచ్చింది. సౌర విద్యుత్ సరఫరా ఒప్పందాల కోసం భారత్ లోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు ముడుపులు ఇచ్చారని అమెరికాలో కేసు నమోదు కావడంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనం అయ్యాయి. అంతకు ముందు అమెరికా షార్ట్ షెల్లింగ్ సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ కూడా అదానీ గ్రూప్ సంస్థలపై ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ తన కంపెనీల షేర్ల విలువ కృత్రిమంగా పెంచిందని హిండెన్ బర్గ్ తెలిపింది. గౌతం అదానీ, ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద నష్టపోయినా, దేశంలోని టాప్-20 బిలియనీర్ల సంపద 67.3 బిలియన్ డాలర్లు వృద్ధి చెందడం గమనార్హం. వారిలో ప్రముఖ పారిశ్రామికవేత్త శివ్ నాడార్ 10.8 బిలియన్ డాలర్లు, ఉక్కు పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్ 10.1 బిలియన్ డాలర్ల సంపద పెంచుకున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332